Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
11-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 117

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే

### కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించించి తానే

### కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు

### కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు

### తెలంగాణ కోసం ఎన్నిసార్లూ అయినా ఢిల్లీకి వెళ్తా

### చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు.

2లో

- మిగతా 2వ పేజీలో

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

### నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు

### సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు

### బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో

- మిగతా 2వ పేజీలో



## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### తొలిరోజు గవర్నర్ ప్రసంగం

### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు,

2లో

## వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో నీరందక ఎండిన పంటలు

### దేవాదుల నీటిని విడుదల చేయకుండా తాత్సారం

### చెరువులు నింపి నీరివ్వడంలో రేవంత్ సర్కార్ విఫలం

### మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి పాలన



## ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ జరపాలి

### కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారన్న రాహుల్ వ్యాఖ్యలు రేవంత్‌ను ఉద్దేశించినవే

### బీసీ రిజర్వేషన్లపై సీఎంకు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ఆమరణ దీక్ష చేయాలి

### గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారు

### మీడియాతో ఇష్టాగోష్టిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- మిగతా 2వ పేజీలో



**హైదరాబాద్:** నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్ల అండతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ రూ. వేల కోట్ల భారీ కుంభకోణానికి తెరలేపుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావ ఆరోపించారు. త్వరలో హైదరాబాద్‌లో ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ)పై పరిమితులు విధించడం ద్వారా ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్)కు కృత్రిమ డిమాండ్ పెంచే కుట్ర జరుగుతోందన్నారు. హైదరాబాద్‌లో టీడీఆర్‌లను ఎవరు అడ్డగోలుగా

2లో



## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

### దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య

### లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో

## ప్రణయ్ హంతకుడికి ఉరి

### ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

### ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు తుది సంచలన తీర్పు

### కుల దురహంకారలకు కనువిప్పు

### న్యాయ వ్యవస్థ పైన సామాన్యుడికి ప్రత్యేక గౌరవం పెరిగింది

### ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఏ2 సుభాష్ శర్మకు మరణశిక్ష విధించింది. ప్రణయ్ హత్య కేసులో మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ.. తీర్పునిచ్చింది. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలో హత్యకు గురయ్యాడు ప్రణయ్.తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్యకేసులో.. నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2 సుభాష్ శర్మకు మరణశిక్ష విధిస్తూ.. నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పునిచ్చింది. మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ నిర్ణయం తీసుకుంది. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ హత్య జరిగింది.మారుతీరావు ఆత్మహత్య

2లో







# అమరావతి నిర్మాణానికి పూర్తి సహకారం

రావని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో వైకాపా సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలు ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని అన్నారు. రాజధాని ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం ఇప్పటివరకు ప్రత్యేక సాయం, గ్రాంట్స్ కింద ఏపీకి రూ.2,500 కోట్లు ఇచ్చాం. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్ల చొప్పున రుణ ఆమోదం కోసం సాయం చేశాం. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ రుణాలకు సంబంధించిన పంపిణీ ఇంకా జరగలేదు.ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా గరిష్ఠంగా రూ.1,500 కోట్లు, ప్రత్యేక సాయంగా (గ్రాంట్) ఆంధ్రప్రదేశ్‌కు 'కౌంటర్ పార్ట్ ఫండింగ్' సమకూర్చాలని కూడా నిర్ణయించాం. ఈ ప్రాజెక్టుకు అందిస్తున్న రుణాన్ని రాష్ట్ర రుణ పరిమితి (ఎఫ్ఆర్‌బీఎం)లో లెక్కించకూడదని నిర్ణయించాం. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగంపై పర్యవేక్షణ ఉంటుందని కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా వివరించారు.

# పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

# ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందోళనలు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్ధాన్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి వర్గం దీనిపై కొత్త చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కలుసుకుని ఓటరు జాబితాల్లోని తప్పులను చూపించినట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉందన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీల ఎన్నికలు వచ్చే సంవత్సరం జరగనున్నం దున ఆయా రాష్ట్రాల ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఎన్నో అవకతవలు వెల్లువలా చోటు చేసుకున్నాయని, ఇప్పుడు అవే తప్పులు పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా పొరపాట్లు ఎందుకు జరుగుతున్నాయో ఎలెక్షన్ కమిషన్ సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మరో ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆరోపించారు. డూప్లికేట్ ఓటరు కార్డుల విషయమై అనేకసార్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెలుగు లోకి తెచ్చారని, దీనికి ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎప్పుడూ ఒకేలా సమాధానం చెబుతోందని ఆక్షేపించారు. కమిషన్ ఇచ్చిన సమాధానం ఎన్నికల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ధ్వజమెత్తారు. తప్పుల ఓటరు జాబితాలన్నవి తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని, ఎన్నికల నిర్వహణ నిబంధనల్లో రూల్ 20 ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సరిగ్గా వ్యవహరించడం లేదని, అందువల్ల కమిషన్‌పై సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాజ్యసభలో సోమవారం జీరో అవర్‌లో ఓటర్ల జాబితాల్లోని తప్పులపై విపక్ష నాయకుడు , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చను లేవదీయడానికి ప్రయత్నించగా దానికి అనుమతి లభించలేదు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఈ సందర్భంగా చర్చకు అనుమతించక పోవడంపై వివరిస్తూ రూల్

267 కింద డజను నోటీసులు వచ్చాయని, ఈరోజు జరగాల్సిన చర్చను పక్కన పెట్టి అత్యవసర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశాయని, కానీ అవన్నీ తిరస్కరించడమైందని పేర్కొన్నారు. దాంతో విపక్షాలు వాకౌట్ చేశాయి. ' ఓటర్ల జాబితాల నుంచి అకస్మాత్తుగా, అనవసరంగా ఓటర్లను తొలగించడం, డూప్లికేట్ ఓటరు కార్డులు, తదితర కీలకమైన అవకతవకలు మన ఎన్నికల వ్యవస్థ సమగ్రతను దెబ్బ తీస్తుంది. దీనిపై తక్షణం అప్రమత్తం కావడంతోపాటు పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఖర్గే తన ఎక్స్ పోస్టులో డిమాండ్ చేశారు. స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలకు ఈ భారీ ఎత్తున అక్రమాలు ప్రమాదకరంగా ఉంటున్నాయని హెచ్చరించారు. అందువల్ల పార్లమెంట్‌లో సమూలంగా చర్చ జరిగేలా చొరవ తీసుకోవడం మోడీ ప్రభుత్వానికి తప్పనిసరి అని సూచించారు. ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పరిరక్షించడం పార్లమెంట్ కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో డూప్లికేట్ ఓటరు కార్డులు ఉంటున్నాయని, ఇది ఓటరు గుర్తింపును, ఎన్నికల ప్రక్రియను తీవ్రంగా అణగదొక్కడమేనని విమర్శించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల మధ్య కేవలం ఆరు నెలల్లోనే అకస్మాత్తుగా కొన్ని లక్షల ఓటర్లు జబాతాల్లో చేరడాన్ని ప్రస్తావించారు. ఈ అవకతవకలను తమ పార్టీ లేవదీసిందని పేర్కొన్నారు. ఓటింగ్‌కు వినియోగించేలా ఓటరు ఫోటోలతో కూడిన జాబితాలను ఎక్సెల్ ఫార్మేట్‌లో ఉంచాలన్న తమ డిమాండ్‌కు ఎన్నికల కమిషన్ ఇంకా స్పందించలేదన్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వహించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయశాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా.. విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం.. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యంను ఆ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ఆయన పేరును రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.ప్రస్తుతం సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. సత్యం పేరును ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం. సీనియర్‌నేత చాడ వెంకట్‌రెడ్డి పేరునూ ప్రతిపాదించగా.. తాను పోటీలో ఉండటం లేదని ఆయన ప్రకటించారు. దీంతో సత్యం పేరును సీపీఐ రాష్ట్ర కార్యవర్గం ఖరారు చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునుగోడు స్థానంలో పోటీ చేయాల్సిందేనని సీపీఐ నల్గొండ జిల్లా నాయకత్వం పట్టుబట్టింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ కొత్తగూడెం స్థానాన్ని కేటాయించిందని వివరిస్తూ భవిష్యత్తులో వచ్చే ఎమ్మెల్సీ స్థానాన్ని ఇస్తామని నెల్లికంటి సత్యంకు పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఆ మేరకు తాజాగా ఖరారు చేశారు. 1969లో జన్మించిన నెల్లికంటి సత్యం మునుగోడు మండలం ఎల్లలగూడెం గ్రామవాసి. పొలిటికల్ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బీసీ వర్గానికి చెందిన ఆయనకు సీపీఐ ఉద్యమ నాయకుడిగా పేరుంది. 1985 నుంచి 2000 వరకు పార్టీ యువజన విభాగం ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా ఉన్నారు. 2010-2016 వరకు మునుగోడు మండల కార్యదర్శిగా, 2016 నుంచి నల్గొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శిగా, 2020 నుంచి జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. స్నేహధర్మాన్ని పాటిస్తూ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ పార్టీ అగ్రనేతలు ఖర్గే, సోనియాగాంధీ.., సీఎం రేవంత్, ఉపముఖ్యమంత్రి భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు.

# 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు



శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

కొన్నారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆవరణలోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో కేటీఆర్ సోమవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'త్వరలో ఎఫ్ఎస్ఐపై పరిమితులను బూచిగా చూపి టీడీఆర్‌లను తిరిగి బిల్డర్లకు అడ్డగోలు ధరలకు అమ్మేందుకు రేవంత్ ముఠా సిద్ధంగా ఉంది. ఎఫ్ఎస్ఐపై ఉమ్మడి ఏపీలో వై.ఎస్. ప్రభుత్వం అవలంబించిన విధానాన్నే బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కొనసాగించింది. గతంలో టీడీఆర్ పద్ధతిలో రూ. వేల కోట్ల విలువచేసే 400 ఎకరాలను జీహెచ్ఎంసీ ప్రజావసరాల కోసం సేకరించింది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లకుండా పౌరులకు ఉపయోగపడే ఈ విధానాన్ని రేవంత్ అక్రమ సంపాదనకు మార్గంగా ఎంచుకున్నాడు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ జరిపించాలి'అని కేటీఆర్ డిమాండ్ చేశారు. 'దేశ చరిత్రలో అవినీతి మార్గంలో డబ్బు సంపాదనకు అత్యధిక మార్గాలు తెలిసింది రేవంత్‌కే. ఆయన పాలనలో ప్రైవేటు దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయం తగ్గింది. కేంద్రంతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకోవడానికే రేవంత్ తరచూ ఢిల్లీ వెళ్తున్నాడు. రేవంత్, కిషన్‌రెడ్డి దొంగాట ఆడుతూ జనం దృష్టిని మళ్లించే ప్రయత్నంలో ఉన్నారు. రేవంత్‌ను ఉద్దేశించే కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు'అని కేటీఆర్ పేర్కొన్నారు. స్థానికసంస్థల ఎన్నికలు, 10 అసెంబ్లీ స్థానాల్లో ఉపఎన్నికలు వస్తాయనే ఉద్దేశంతోనే శాసనమండలి పట్టభద్రుల స్థానం ఎన్నికకు దూరంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల బేరసారాలకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే రెండో అభ్యర్థిని మండలి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలపలేదని కేటీఆర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగంతోపాటు బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని కేటీఆర్ తెలిపారు. అయితే ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడే పిచ్చిమాటలు, పనికిరాని మాటలు, బూతులు వినాల్సిన అవసరం కేసీఆర్‌కు లేదని ఒక కొడుకుగా, పార్టీ కార్యకర్తగా తన అభిప్రాయమన్నారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్ నేతలు, రేవంత్ ఆవగింజంత కూడా సరిపోరని వ్యాఖ్యానించారు. ఈ నెల 16 నుంచి 27లోగా మళ్లీ తనకు ఫార్ములా%-%ఈ కేసు పేరిట విచారణ నోటీసులు రావచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. 'ఫార్ములా%-%ఈ'ని ప్రశ్నిస్తున్న వారు రూ. 200 కోట్లతో రేవంత్ ప్రభుత్వం నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు ఏం ఒరుగుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. బయటి దేశాల్లో జరుగుతున్న మరణాలను రేవంత్ తనకు అంటగట్టడం విడ్డూరమని.. తాను కేసీఆర్ అంత మంచివాడిని కానని వ్యాఖ్యానించారు. బీసీలకు రిజర్వేషన్లపై రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఆమరణ దీక్ష చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ప్రణయ్ హంతకుడికి ఉరి

(మొదటి పేజీ తరువాయి)

నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2 సుభాష్ శర్మకు మరణశిక్ష విధిస్తూ.. నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పునిచ్చింది. మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ నిర్ణయం తీసుకుంది. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ హత్య జరిగింది.

**మారుతీరావు ఆత్మహత్య**

302 రెడ్ విత్ 34 ప్రకారం.. ఆరుగురికి జీవిత ఖైదు విధించింది. ఏ2కు సుభాష్ శర్మకు మాత్రం మరణశిక్ష విధించింది. 2020 మార్చిలో మొదటి ముద్దాయి మారుతీ రావు హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. దాదాపు 6 సంవత్సరాల ఐదు నెలల పాటు విచారణ జరిగింది. జీవిత ఖైదు పడిన వారిలో ఏ3 మహ్మద్ అష్గర్ అలీ, ఏ 4 మహ్మద్ అబ్దుల్ బారీ, ఏ 5 మహ్మద్ అబ్దుల్ కీరం, ఏ6 శ్రావణ్ (మారుతీ రావు తమ్ముడు), ఏ7 సముద్రాల శివ (మారుతీ రావు డ్రైవర్), ఏ 8నజీమ్ (నిందితుల్ని ఆటోలో తీసుకెళ్లిన వ్యక్తి) ఉన్నారు.

**శిక్ష తగ్గించాలని వేడుకున్న నేరస్తులు**

శిక్ష తగ్గించాలని నేరస్తులు న్యాయమూర్తిని వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని చెప్పారు. కానీ వారి అభ్యర్థనను కోర్టు పరిగణలోకి తీసుకోలేదు. తన కుమార్తె అమృత.. కులాంతర వివాహం చేసుకుందన్న కోపంతోనే ఆమె తండ్రి మారుతీ రావు సుపారీ గ్యాంగ్‌తో 2018లో ప్రణయ్‌ను హత్య చేయించారని.. పోలీసులు నిర్ధారించారు. దర్యాప్తులో ఇందుకు సంబంధించిన ఆధారాలను సేకరించి.. కోర్టు ముందు ఉంచారు.

**ఇది చరిత్రాత్మక తీర్పు**

న్యాయ వ్యవస్థలో ఇది చరిత్రాత్మక తీర్పుగా నిలిచిపోతుందని.. కీలకమైన తీర్పుగా పేర్కొనవచ్చని ప్రణయ్ కేసు స్పెషల్ పీపీ వ్యాఖ్యానించారు. అన్ని సెక్షన్లను విజయవంతంగా నిరూపించినట్టు చెప్పారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఛార్జిషీట్ పక్కాగా ఫైల్ చేశారని వివరించారు. అన్ని సాక్ష్యాధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారని, సాక్ష్యులను ప్రవేశపెట్టడం, నిందితుల్ని గుర్తించడం, ఏ2 రిలీజ్ కాకుండా చూడటంలో పోలీసులు కృషి ఉందన్నారు.

**రంగనాథ్ నిజాయితీ**

అప్పటి జిల్లా ఎస్పీ రంగనాథ్ ఛార్జిషీట్ ఫైల్ చేయడంలో నిజాయితీగా వ్యవహరించారని.. వివరించారు. 78మంది సాక్ష్యులను ప్రవేశపెట్టి విచారించినట్టు చెప్పారని, నిందితుల మొబైల్స్ అనలైజ్ చేసి ఒకరికొకరు ఎలా సంప్రదించుకున్నారో, వాటిని రిట్రైవ్ చేసి కోర్టుకు సమర్పించారని చెప్పారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు సమర్థవంతంగా వ్యవహరించారని, అమృత వర్షిణి, ప్రణయ్ తల్లి ప్రేమలత నిందితుడిని గుర్తించారని పీపీ చెప్పారు. నిందితులు బస చేసిన హోటళ్లలో సీసీ టీవీ ఫుటేజీలను కూడా గుర్తించారని వివరించారు.

**న్యాయం కోసం ఎదురు చూశాంప్రణయ్ తండ్రి బాలస్వామి**

ఆరున్నరేళ్ల పాటు న్యాయం కోసం ఎదురు చూసినట్టు ప్రణయ్ తండ్రి బాలస్వామి చెప్పారు. న్యాయస్థానం సరైన తీర్పునిచ్చిందన్నారు. దేశంలో న్యాయం ఉందని మరోసారి రుజువైందన్నారు. సుపారీలు తీసుకుని హత్యలు చేసేవారికి కనువిప్పు కావాలని వ్యాఖ్యానించారు. కుల హత్యలు ఆగిపోవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.



# సావిత్రిబాయి పూలే చేసిన సేవలు ఎంతో గొప్పవి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**గండిపేట్(క్రైం మిర్రర్):** సావిత్రిబాయి పూలే చేసిన సేవలు ఎంతో గొప్పవని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతది సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పింఆచరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారన్నారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలా మంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అందరూ ఆ మహనీయురాలని ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణముదిరాజ్, కొమురయ్య, రఘు, అశోక్, జ్యోతిరావు పూలే కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం

**గండిపేట్(క్రైం మిర్రర్):** సామాజిక ఉద్యమకారిణి, రచయిత్రి సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం మాట్లాడుతూ మహిళలపై అణచివేతలు, వివక్షతకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్‌రెడ్డి, కోరని బాలరాజు, కోరని శ్యామ్, పచ్చ నర్సింగ్‌రావు, పచ్చ శ్రీనివాస్, సత్యనారాయణ, రాజుముదిరాజ్, కృష్ణమాచారి, పంబాల రాజు, మంగళారం శ్రీనివాస్, గొడుగు సంజీవ, యాదమ్మయాదవ్, దుంబాల ఝాన్సీ, ఎడ్లకాడి చంద్రశేఖర్, బి.ఆర్.సుమన్, నాగులపల్లి వెంకటేష్, కవ్వగూడెం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తోడ్పాటు అందించాలి: బొక్క బాల్‌రెడ్డి





**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై రెండు లక్షల విలువైన బోర్‌వెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత బొక్క బాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో తాను పదవ తరగతి వరకు చదువుకున్నానన్నారు. స్కూల్ అభివృద్ధికి నా వంతు సహాయం చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఇంకా మనం చదువుకున్న స్కూల్‌లో అనేక మంది పేదవాళ్లు చదువుకుంటున్నారు వాళ్లకు అనేక వసతులు సమకూర్చాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నానన్నారు. ఇక్కడ ఈ స్కూల్‌లో చదివిన వాళ్లు ఎంతో మంది మంచి జాబులల్లో మంచిగా ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. మీకు తోచినంత సహాయం చేసి ఈ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొక్క బాల్‌రెడ్డి, జీవితరెడ్డి, కొమురయ్య, పాఠశాల ప్రధానోపాధ్యారాలు కె.శ్రీలత, పీఆర్‌టీయూ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు రజియాబేగం, సాయిప్రసాదరావు, రంగారెడ్డి, జ్యోతి, జకీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల పశు వైద్య అధికారి బదిలీ



**మాడ్గుల మార్చి 10 (క్రైమ్ మిర్రర్):** మాడ్గుల పశువైద్య అధికారిగా విధులు నిర్వహించిన శ్రీకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా పశుగణనాభివృద్ధి సంస్థకు పశు వైద్య అధికారిగా సోమవారం బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో ఇర్విన్ పశు వైద్య అధికారిగా విధులు నిర్వహిస్తున్న శంకర్ యాదవ్ కు మాడ్గుల ఇన్ చార్జి పశు వైద్య అధికారిగా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.గత కొన్ని నెలలుగా మాడ్గుల పశు వైద్య అధికారిగా విధులు నిర్వహించిన అన్ని నెలలుగా సహకరించిన పాడి రైతులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, తోటి పశు వైద్య సిబ్బందికి,గోపాల మిత్రులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గిట్టుబాటు ధర కోసం పసుపు రైతుల ధర్నా

### కలెక్టర్ జోక్యం చేసుకుని నచ్చ చెప్పడంతో విరమణ



**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని, దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ ప్రధాన బస్టాండ్ వద్ద పసుపు రైతులు మెరుపు ధర్నా చేపట్టారు. పసుపు బోర్డు వచ్చినా లాభం లేకుండా పోయిందని అన్నారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని, పసుపు బోర్డు పేరుతో దగా చేస్తున్నారని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేంతవరకు ధర్నాను విరమించబోమని మొండికేశారు.నిజామాబాద్ మార్కెట్ యార్డ్ మొత్తం దళారులు, వ్యాపారుల చేతిలో ఉందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్లో వచ్చిన పసుపునకు నాణ్యత లేదని వంక చూపుతూ రైతును నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్నా కూడా పసుపు కొనడం లేదని ఆరోపించారు. దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన రేటుకు పసుపు విక్రయించి కన్నీటితో తిరిగి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో వందల కుప్పల పసుపు ఉన్నప్పటికీ కేవలం ఒకటి, రెండు కుప్పలను పరిశీలిస్తున్నారని, పూర్తిస్థాయిలో పసుపు పరిశీలించకుండానే నాణ్యత లేదని వంకతో కొనడానికి ఎవరు ముందుకు రావట్లేదని అన్నారు. ఏసీ రూములలో కూర్చునే అధికారులకు రైతుల బాధలు పట్టవా అని ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు రావడంతో ఆశపడి, మార్కెట్లో మంచి మద్దతు లభిస్తుందని ఇక్కడికి వస్తే ఇక్కడున్న వ్యాపారులు నాణ్యత సరిగా లేదన్న కారణంగా నిండా ముంచుతున్నారని ఆరోపించారు. పసుపునకు కనీస మద్దతు ధర రూ.15 వేలు వస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుందని అన్నారు. దాదాపు గంటకు పైగా రైతులు ధర్నా చేయడంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ స్థంబించిపోయింది. కలెక్టర్ వస్తేనే ధర్నాను విరమిస్తామని స్పష్టం చేయడంతో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వచ్చి రైతులను సముదాయించారు. మార్కెట్లో వచ్చిన పసుపును పరిశీలించేందుకు మార్కెట్ యార్డుకు రావాలని కోరగా రైతులు ధర్నాను విరమించారు. మార్కెట్ యార్డులో పసుపును పరిశీలించిన అదనపు కలెక్టర్ రైతులకు సరైన ధర వచ్చే విధంగా మాట్లాడుతామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది

### ఎప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుంది: విజయశాంతి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుందని, పనిచేసే వారికి ఎప్పుడో ఒకప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుందని నటి విజయశాంతి అన్నారు. ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.'నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను. పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు. ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనుకుంటుందో అదే ఇస్తుంది. పార్టీలో ఉన్నవారందరూ కాస్త ఓపిక పట్టాలి. పార్టీ నాకు ఎప్పుడు బాధ్యతలు అప్పగిస్తుందో.. అప్పుడే మాట్లాడాలి.. పని చేయాలి అని అనుకున్నాను. అవకాశం కోసం ఎదురు చూశాను. కాంగ్రెస్ పార్టీలో ఒక సిస్టమ్ ఉంది. అది మీరకుండా ప్రతిఒక్కరూ పనిచేయాల్సి ఉంటుంది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పోరాడుతాం' అని అన్నారు.

## తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్

### అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం.. అబద్ధాలతో పాలనను సాగించలేం

### ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం : కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నాడు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి.. 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడతానంటున్నాడని.. అందుకు రూ.లక్ష కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఢిల్లీలో జంతర్ మంతర్‌లో కూర్చొని ఆమరణ దీక్ష చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు భయపడి 20 శాతం తక్కువ చేసి చెబుతున్నారని తెలిపారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల పన్నుల ఎగవేత

### దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐటి సోదాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రిసీట్ ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. నంతరం వరసగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు. నగదు రూపంలో అధికంగా ఫీజులు వసూలు చేసి ప్రభుత్వానికి మాత్రం తక్కువగా చూపించారని ప్రాథమిక విచారణలో గుర్తించారని సమాచారం. అధికంగా ఫీజులు వసూలు చేస్తూ తప్పుడు లెక్కలు చూపించి పన్ను కట్టకుండా ఎగవేతకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, ఐటీ అధికారులు ఈ వివరాలను అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## రాజకీయ నేతల భూకబ్జాలు

### హైడ్రా కమిషనర్‌కు ప్రజల ఫిర్యాదులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు కబ్జాలకు పాల్పడుతున్నారని, వారిపై ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. పాసు పుస్తకాలను సృష్టించి పాత లేఅవుట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు.. లేఅవుట్లలో రహదారుల కబ్జాలు, పార్కుల ఆక్రమణలపై ఫిర్యాదులు చేశారు. మొత్తం 63 ఫిర్యాదులు అందుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్.. తుర్కయంజాల్, ప్రతాపసింగారం, బోడుప్పల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ప్రణయ్ హత్యకేసులో బాధితులకు న్యాయం: రంగనాథ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హత్య జరిగిన సమయంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ ఈ తీర్పుపై స్పందించారు. ఈ కేసులో కీలక విషయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆలస్యం అయినా.. బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పడానికి తాజా తీర్పు నిదర్శనం అన్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సాక్షులకు ఆయన అభినందలు తెలిపారు. ప్రస్తుతం రంగనాథ్.. హైడ్రా కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

ఎడిటోరియల్

4

మంగళవారం
11-3-2025

## ఎడిటోరియల్




# ఎపి విభజన చట్టం మేరకు సీట్లు పెంచాల్సిందే

### పదేళ్లయినా నేటికీ అమలు కాని నియోజకవర్గాల పెంపు

### డీలిమిటేషన్‌తో న్యాయం జరుగుతుందా అన్న అనుమానం

**ఆం**ధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

# పార్లమెంటులో రచ్చ కానున్న డీ లిమిటేషన్ !



**పా**ర్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు.

ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా

లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

(ఆధ్యాత్మిక చింతన)

# హోలీరోజే తొలి చంద్రగ్రహణం

### భారత్‌పై ప్రభావం లేదంటున్న పండితులు

**ఈ** ఏడాది తొలి చంద్రగ్రహణం హోలీ రోజు ఏర్పడుతుంది. జ్యోతిష్యం ప్రకారం ఈ గ్రహణం ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదని జ్యోతిష్యులు అంటున్నారు.. 2025లో తొలిసారి మార్చి14న హోలీ పండుగ రోజే సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ చందగ్రహణం అనేది ఉదయం 9 గంటల 27 నిమిషాలకు ప్రారంభమై, ఉదయం 11 గంటల 56 నిమిషాలకు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడుతుంది. మధ్యాహ్నం 3:29 వరకు ఈ గ్రహణం ఉంటుంది. అయితే చాలా మందిలో హోలీ పండుగ రోజే చందగ్రహణం ఏర్పడుతుండటంతో పండగ జరుపుకోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, భారత దేశంపై ఈ చందగ్రహణ ప్రభావం ఉండదంటున్నారు పండితులు. గ్రహణం పగటి సమయంలో ఏర్పడుతుండటంతో, దీని ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదంటున్నారు. ఇది ఎక్కువగా ఉత్తర అమెరికా, పశ్చిమ ఆఫ్రికాలో కనిపిస్తుంది. కనుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్చి 13న హోలికా దహనం, మార్చి 14న హోలీ పండుగను జరుపుకోవచ్చని సూచిస్తున్నారు. అంతే కాకుండా గ్రహణం ప్రభావం మన దేశంపై ఉండకపోవడం వలన మేషం నుంచి మీన రాశి వరకు ఏ రాశి వారైనా సరే.. వారిపై ఎలాంటి ప్రభావం ఉండని కొందరు పండితులు చెబుతున్నారు.



# జనగణనతో

**మ**న దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే దేశంలో జనాభా సంఖ్య తేలనుంది. అందులో స్త్రీపురుష జనాభా వివరాలు వస్తాయి. దీని ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందని రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది.అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో

ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్ధతిలో సాగడం మంచిపద్ధతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటీసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్ధంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినియోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు



తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. వీటిపై స్పష్ట రావాల్సి ఉంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వీటిపై చర్చకు బిజెపి సిద్ధంగా ఉందా లేదా అన్నది ముఖ్యం.

# ప్రభుత్వ కళాశాల్లో మెరుగైన విద్య

### కేఎన్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునారెడ్డి



**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ :** సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలను అందించడంలో ప్రభుత్వ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మల్గిరెడ్డి భీమార్జునారెడ్డి అన్నారు. ప్రభుత్వ కళాశాలలు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక భిన్నత్వంలో ఉన్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి అవసరమైన అన్ని వసతులతో సమృద్ధిగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.కళాశాల ప్రచార నిమిత్తం గోడపత్రికను, కరపత్రాన్ని ఆవిష్కరించిన భీమార్జునారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు శిక్షణనిచ్చే అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అధునాతన సాంకేతిక వసతులతో కూడిన ల్యాబులు, మంచి నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్, పారిశుద్ధ్య వ్యవస్థ వంటి వసతులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

నూతన భవనం, ల్యాబుల నిర్మాణం

ఈ సంవత్సరం రూ.5 కోట్ల వ్యయంతో కళాశాలలో నూతన భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ల్యాబులను సమగ్రంగా అభివృద్ధి చేశామని చెప్పారు.

**పీజీ, ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు**

రెగ్యులర్ తరగతుల అనంతరం విద్యార్థులకు పోటీ పరీక్షలకు, పీజీ ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. "స్కిల్ బిల్డింగ్ అండ్ ట్రైనింగ్ ( ఎస్బీటీ)" పేరుతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సంభాషణా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత తదితర అంశాలను పెంపొందిస్తున్నట్లు వెల్లడించారు.విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భీమార్జునారెడ్డి సూచించారు.



# విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలకు ఘన సన్మానం




**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మాచనపెల్లి లో వివిధ సేవలు అందిస్తున్న మహిళలకు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. మాచనపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ,ఆశా వర్కర్లు,అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు,ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ గా సేవలందించిన వారికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో బొలక లింగయ్య యాదవ్, సైదులు ,సందీప్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**చౌటుప్పల్ మార్చి 10, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 12న ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో దృష్టిలోపం ఉన్న వాళ్లను గుర్తించి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు. నిరుపేదలైనటువంటి వారికి ఉచిత కంటి ఆపరేషన్ లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సదావకాశాన్ని దేవలమ్మ నాగవరం గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులు కోరారు. ఈ శిబిరం దేవలమ్మ నాగవరం గ్రామ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరము ఈనెల 12న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి వారు తెలియజేశారు. ఈ సదవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.






# మిర్యాలగూడలో మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసం.. ఒకరు అరెస్ట్

### కారు, ఐఫోన్, 8 స్కూటర్లు, 7 వాషింగ్ మిషన్లు, 11 టీవీలు స్వాధీనం

### డీఎస్పీ రాజశేఖర్ రాజు



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం చేస్తున్న ఘటన మిర్యాలగూడలో బయటపడింది. డీఎస్పీ రాజశేఖర్ రాజు సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు వివరాలను వెల్లడించారు.వరంగల్ జిల్లా హన్మకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన మోటపోతుల వెంకటేష్ ఎనిమిది నెలల క్రితం 'మెటీరియల్ ఎంపైర్ ఎల్ఎల్పీ' అనే కంపెనీ రిజిస్టర్ చేసుకొని, మ్యాగ్నెటిక్ థెరపీ ప్రొడక్ట్స్ విక్రయించే పేరుతో మల్టీ లెవెల్ మార్కెటింగ్ ప్రారంభించాడు. కంపెనీలో సభ్యులను చేర్పిస్తే వారికి కమిషన్ అందిస్తామని ప్రకటించి, ?9,945 మరియు ?16,500 అనే రెండు స్లాబుల పద్ధతిలో సభ్యత్వం కల్పించాడు. సభ్యత్వం పొందిన వారిని మరో ఇద్దరిని చేర్పించాల్సిందిగా ప్రోత్సహించి, ప్రతి కొత్త ఐడీకి ?1,200 నుంచి ?2,400 వరకు పారితోషికం అందిస్తానని నమ్మబలికాడు.ఈ విధంగా మిర్యాలగూడ, సూర్యాపేట, వరంగల్ ప్రాంతాల్లో దాదాపు 600 మంది నిరుద్యోగులను మోసం చేశాడు. ఆకర్షణీయమైన కమిషన్‌తో పాటు, విలువైన వస్తువులు ఇస్తానని చెప్పి లక్షల రూపాయలు వసూలు చేశాడు.బొంగరాల సంజీవ్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం నిందితుడిని అరెస్ట్ చేసి, ?8.40 లక్షల విలువైన 11 టీవీలు, 7 వాషింగ్ మెషిన్లు, 8 స్కూటర్లు, ఐఫోన్, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు.ఈ కంపెనీ మోసపూరిత కార్యకలాపాలకు గురైన మరెవరైనా పోలీసులను సంప్రదించాలని డీఎస్పీ రాజశేఖర్ రాజు కోరారు. కేసును ఛేదించిన పోలీసు అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఐ పి. నాగార్జున, ఎస్ఐ సైదిరెడ్డి, బి. శ్రీనివాస్, కానిస్టేబుల్ వీరబాబు పాల్గొన్నారు.

# రథోత్సవ షెల్టర్ ఏర్పాటు అభినందనియం..!

### దేవాలయ ధర్మకర్త మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** శ్రీ పార్వతీ పరమేశ్వరుల రథోత్సవాన్ని భద్రపరిచేందుకు సొంత ఖర్చులతో షెల్టర్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని దేవాలయ ధర్మకర్త మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో శ్రీ పార్వతీపరమేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథాణి భద్రపరిచే షెల్టర్ ప్రారంభ కార్యక్రమాన్ని గుండాల లక్ష్మీజైపాల్ రెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాలయ ధర్మకర్త మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండాల సత్యమ్మజంగారెడ్డిలు గతంలోనే సర్వే నంబర్ 439లో విస్తీర్ణం రెండు ఎకరాల ఒక గుంట భూమిని శ్రీ పార్వతీ పరమేశ్వరుల పేరు మీదగా దానం చేయడం జరిగిందని చెప్పారు.వారి కుమారుడైన గుండాల జైపాల్ రెడ్డి శ్రీ పార్వతీపరమేశ్వరుల రథానికి భద్రంగా ఉంచేందుకు తన సొంత నిధులతో షెల్టర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాకలి లింగం,గ్రామస్తులు విజయ్ రెడ్డి,మాణిక్య రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,మల్లేశం,రవీందర్ రెడ్డి,విటలయ్య, రాజేందర్,నవీన్ బాబురావ్,రాజు,గోపాల్, ప్రవీణ్,జంగయ్య,అర్చకులు పూర్ణచందర్ స్వామి,మహేష్ స్వామి,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# 14వ స్థానంలో పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్




**చౌటుప్పల్, మార్చి 10, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యువజన కాంగ్రెస్ లో క్రియాశీలకంగా పనిచేసిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ రాష్ట్ర జాబితాలో 14వ స్థానంలో నిలిచినట్లు పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యువ క్రాంతి భూణ్యాధి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తూ, పలు కార్యక్రమాలు చేసినందుకు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసినందుకు యువజన కాంగ్రెస్ జాతీయ కమిటీ పరిశీలనలో తెలంగాణ రాష్ట్రంలోనే 14వ స్థానంలో నిలిచిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ కు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ మాట్లాడుతూ... తాను ఈ స్థాయికి రావడానికి తనను వెన్ను తట్టి ప్రోత్సహించిన నాయకులకు, పట్టణ ప్రజలకు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగ అభ్యర్థుల ఎంపిక

### ఎంపీడీవో బి సందీప్ కుమార్

**చౌటుప్పల్, మార్చి 10, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు మంగళవారం 11 గంటలకు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల అభ్యర్థులను ఎంపిక చేయబడుతుందని, అభ్యర్థులు సకాలంలో హాజరై సంబంధిత ధ్రువపత్రములు అనగా విద్యార్హత ధ్రువపత్రం, కుల, ఆదాయ ధ్రువ పత్రాలు, వికలాంగత్వ ధ్రువపత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి సంబంధిత ధ్రువపత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో హాజరుకావాలని ఎంపీడీవో బి సందీప్ కుమార్ పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు.



మండల ప్రజా పరిషత్తు కార్యాలయము : చౌటుప్పల

ప్రెస్ నోట్

తేది: 10.03.2025

మండలములోని సమస్త పత్రిక విలేకరుల గార్లకు తెలియజేయునది తేది: 11.03.2025 మంగళవారం న ఉదయం 11-00 గంటలకు మండల పరిషత్తు కార్యాలయము చౌటుప్పల నందు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వికలాంగుల అభ్యర్థుల ఎంపిక చేయబడును. కావున అభ్యర్థులందరు సకాలములో హాజరై సంబంధిత దృవ పత్రములు ( విద్యార్హత దృవ పత్రం, కుల ఆదాయ దృవ పత్రం, వికలాంగత్వ దృవ పత్రం, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ మరియు ఇతరములు) లతో హాజరు కావల్సిందిగా తెలియజేయనైనది. ఇట్టి వార్తను తమరి పత్రిక నందు ప్రచురించవలసినదిగా కోరుచున్నాము.

సం/-

(బి. సందీప్ కుమార్)
మండల పరిషత్తు అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్తు కార్యాలయము చౌటుప్పల.

# రాబోయే రోజుల్లో మరెన్నో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు

### మూడు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి





**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నార్పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్ర వైద్యశాల ఫినిక్స్ ఫౌండేషన్ సౌజన్యం వారి నేతృత్వంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్యం శిబిరం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించగా మరి కొంతమంది మిగిలి పోవడంతో మరసటి రోజు రమ్మనడం తో సోమవారం సుమారు 125 మంది వచ్చారు. వచ్చినా వారికి నేత్ర పరీక్షలు నిర్వహించగా అందులో 23 మందికి సర్జరీకి ఎంపిక చేయబడినారు. మిగతా వారికి గ్లాసెస్ త్వరలో అందించడం జరుగుతుంది. ఉచిత వైద్య శిబిరానికి భారీ ఎత్తున మండలంలో ఉన్నటువంటి 32 గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపు తున్నారని.... రాబోయే రోజుల్లో కూడా మరెన్నో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అన్ని రకాల ఆరోగ్య సేవలు ఎమ్మెల్యే అందజేస్తామని అన్నారని, అలాగే భారీ ఎత్తున నిర్వహించిన ఉచిత వైద్య శిబిర నిర్వహణ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించి విజయవంతం కావడానికి కృషి చేసిన నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులకు, మహిళా నాయకులకు, వాలంటీర్లకు, కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు ఉచిత వైద్య శిబిరం పై అవగాహన కల్పించిన మీడియా మిత్రులకు, పోలీస్ సిబ్బందికి అందరికీ నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరపున మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.





## శంకర్ నాయక్‌కు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేతావత్ శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.నామినేషన్ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, కాంగ్రెస్ నాయకులు గాయం ఊపేందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు శంకర్ నాయక్ విజయం సాధించి శాసన మండలిలో ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావించాలని ఆకాంక్షించారు.


## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్‌కు చెందిన రవి అతడి కుమారుడితో కలిసి టీఎస్11ఈబి3400 వాహనంలో బంధువుల అంత్యక్రియలకు వెళ్లి వస్తున్నారన్నారు. శివరాంపల్లి ప్రాంతంలో ముందు వెళ్తున్న ఏపి09ఏక్యూ6091 గల వాహనాన్ని ఢీకొట్టారన్నారు. ఈ సంఘటనలో రవి కిందపడడంతో తీవ్ర రక్తస్రావం అయిందన్నారు. చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మాహేశ్వరంలో ఆలయభూములపై కన్నేసిన భూ బకాసురులు

**సుమారు 500 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ శివకేశవుల ఆలయం**

**ఆలయ భూములను కబ్జా చేసిన భూ కబ్జాదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల డిమాండ్**



**మహేశ్వరం ప్రతినిది (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం మొహబత్ నగర్ మరియు మహేశ్వరం శివారులో శ్రీ శివ కేశవుల ఆలయం అతి పురాతనమైన ఆలయం సుమారుగా 500 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి ఆలయ భూమిని నకిలీ పత్రాలతో కబ్జా చేసి కొన్ని సంవత్సరాల క్రితం అక్కడ రోజు పూజలు చేస్తున్నటువంటి పూజారిని కూడా హత్య చేసి ఈరోజు ఆ గుడికి దారి లేకుండా చేసి అసలు అక్కడ గుడే లేదు అని భూ కబ్జాదారులు వితండవాదానికి దిగుతున్నారు, సోమవారం బజరంగ్దళ్ ,విశ్వహిందూ పరిషత్ ,ధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చేరుకొని అక్కడ జరుగుతున్నటువంటి కార్యకలాపాలను ఆపివేసి ఆలయానికి పరిమితమైన భూమి కేటాయించి దానికి చుట్టూ రక్షణ కల్పించేంతవరకు ఎలాంటి కార్యకలాపాలు జరుగొద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్దల్ ఆర్ఎస్ఎస్, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరం ఎక్కడ ఏ ఆలయానికి ఇబ్బందులు జరిగిన ప్రతి ఒక్కరం స్పందించి ఆలయాలను రక్షించుకుందాం అన్నారు లేదంటే రేపటి తరాలకు పురాతనమైన ఆలయాలు కనుమరుగవుతాయని హిందువు లందరూ ఏకమవ్వలని పిలుపునిచ్చారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని , వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**ఆమెకు భారతరత్న ఇవ్వాలి .. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్ అధ్యక్షతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పూలే ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు . ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జయంతిని , వర్ధంతిని నిర్వహించాలని , స్కూళ్లలో , కాలేజీలలో చిత్రపటాలు ఏర్పాటు చేయాలని , ఆమెకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆమె గొప్ప సంఘ సంస్కర్త , ఉపాధ్యాయిని , రచయిత్రి , నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు . సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగి మహిళకు ఆదర్శంగా నిలిచారు . భర్త జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించడానికి కృషి చేశారు . అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మహిళ . భయంకరమైన ప్లేగు వ్యాధి తో బాధపడుతున్న వారికి సేవ చేస్తూనే మరణించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు , జిల్లా సెక్రటరీ మిర్యాల నాగరాజు , యం.బి.సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాసాటి హనుమంత రావు , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య , జి.వెంకన్న , రమేష్ , సుదర్శన్ , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు కొరివి ధనలక్ష్మి , యన్. సుజాత , తీగల రాము పాల్గొన్నారు .

# ప్రణయ్ హత్యతో పది కుటుంబాలు నష్టపోయాయి: బాలస్వామి

## పరువు హత్యలు ఇకనైనా ఆగాలి



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన ప్రణయ్ హత్య కేసులో న్యాయస్థానం తీర్పు వెలువరించిన నేపథ్యంలో, అతని తండ్రి పెరుమాల్ల బాలస్వామి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కోల్పోవడంతో పాటు, ఈ ఘటన ద్వారా పది కుటుంబాలు నష్టపోయాయని ఆయన అన్నారు.సోమవారం నల్లగొండ రెండో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు, ఎస్సీ-ఎస్టీ అట్రోసిటీ కోర్టు తీర్పు అనంతరం, బాలస్వామి కుటుంబ సభ్యులతో కలిసి ప్రణయ్ సమాధి వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ఈ హత్య తమ జీవితాల్లో చెరగని ముద్రవేసిందని, తన కుమారుడిని, మనవడిని, భార్య తన భర్తను, తల్లి తన కొడుకునీ కోల్పోయిందని వేదన వ్యక్తం చేశారు.

**పరువు హత్యలకు అంతం కావాలి**

ఇలాంటి ఘటనలు హత్యలు పునరావృత్తం కాకూడదని, న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుతో న్యాయ వ్యవస్థపై తమకు గట్టి నమ్మకం ఏర్పడిందని బాలస్వామి పేర్కొన్నారు.



ప్రణయ్ హత్య అనంతరం రాష్ట్రంలో పరువు కోసం హత్యలు పెరిగాయని, ఇవి పూర్తిగా నశించాలంటే కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశంలో ప్రణయ్ తల్లి ప్రేమలత, తమ్ముడు అజయ్ పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల ఆత్మహత్యా యత్నం

**న్యాయం చేయాలని పెట్రోల్ బాటిళ్లతో రైతుల ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం .. రైతులను అడ్డుకున్న ఆదిభట్ల పోలీసులు**

**ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూములను స్వాధీనం చేసుకుంటున్నారని రైతుల ఆందోళన**

**రైతులమని చూడకుండా పోలీసులు దురుసుగా ప్రవర్తించారని రైతుల ఆవేదన**





**మహేశ్వరం ప్రతినిది(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం కొంగర రావిరాల (కొంగర కుర్ధు) గ్రామానికి చెందిన రైతులు కాసుల బలరాజ్ కాసుల సుధాకర్,గున్నాల యాదయ్య,,గూదే రమాదేవి,కుడుముల రవీందర్ లది సర్వేనెంబర్ 13 గల రైతుల పట్టా భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్న భూమిలో ఇటీవల ప్రభుత్వం సర్వే ప్రకారం ఓ ఆర్ ఆర్ ఎక్సిట్ నవంబర్ 13 మీదుగా 300 ఫీట్ల రోడ్డు వేయుటకు ప్రభుత్వం సర్వే చేసి రైతులకు ఎలాంటి నోటీసులు,హామీలు ఇవ్వకుండా మా అనుమతి లేకుండా మా వ్యవసాయ భూమిలో ఉన్న వరి మరియు కూరగాయల పొలంలోకి వచ్చి రోడ్డు సంబంధించిన పనులను చేస్తుడగా రైతులు అడ్డుకున్నారు. పోలీసులకు రైతులకు నడుమ కొద్దిసేపు తోపులాట జరిగింది, సర్వే చేయడానికి వచ్చిన అధికారులను అడిగితే మమ్మల్ని మా పొలంలో నుండి బయటకు గెంటివేశారు. మా పంట పొలాలు కు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా భూమి లాక్కుంటున్నారను ఆవేదనతో రైతులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎదుట పెట్రోల్ బాటిల్తో ఆత్మహత్యం చేశారు పోలీసులు వచ్చి అడ్డుకున్నారు మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని లేకపోతే రైతులందరం ఆత్మహత్య చేసుకుంటామని అధికారులను హెచ్చరించారు.

## రెండు బైకులు ఢీ ఇరువురికి గాయాలు






**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలో మోడల్ స్కూల్ సమీపంలో గుండాల నుండి తురకల షాపురం వెళుతున్న చిప్పలపల్లి శంకర్ బైకును వస్తా కొండూర్ నుండి గుండాలవైపు వస్తున్న సుంకరబోయిన మహేష్ బైకుని అతివేగంగా ఢీకొనడంతో ఇరువురికి బలమైన గాయాలు తగిలాయి 108 ద్వారా జనగాం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు ఇరువురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ గుండాల మండల అధ్యక్షులుగా పురుగుల మల్లేష్ ఎన్నిక

**నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**



RIGHT TO INFORMATION ACT ACTIVIST'S FORUM
TELANGANA STATE
(Regd.No:671/2024)

తేదీ: 09-03-2025

నియామక పత్రం

సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరం సంస్థ నందు శ్రీ/శ్రీమతి పురుగుల మల్లయ్య తండ్రి బచ్చయ్య అనే వారిని మండల అధ్యక్షులు-గుండాల(యాదాద్రి భువనగిరి) హోదాలో నియమించనైనది.ఈ రోజు నుండి సంస్థ నియమనిబంధనల ప్రకారం, క్రమశిక్షణతో సంస్థ నందు భాధ్యతలు చేపడుతూ.ఒక వేళ క్రమశిక్షణలు ఉల్లంఘించినచో సంస్థ నియమనిబంధనల ప్రకారం మీ పైన చర్యలు తీసుకొని పదవి నుండి తొలగించబడును.

పేరు : పురుగుల మల్లయ్య
హోదా : మండల అధ్యక్షులు- గుండాల(యాదాద్రి భువనగిరి)
గ్రామం : 3-37/5, తుర్కలశాపురం
మండలం : గుండాల
జిల్లా : యాదాద్రి భువనగిరి
పిన్‌కోడ్ : 508277
ఫోన్ నెంబర్ : 9951243552

Bathula Ganesh

నోట్: జిల్లా అధ్యక్షులు/ప్రధాన కార్యదర్శిల ఆదేశాలనుసారం



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ గుండాల మండల అధ్యక్షులు గా తుర్కలశాపురం గ్రామానికి చెందిన పురుగుల మల్లేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు భూపతి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండం నాగరాజు ల అధ్వర్యంలో గురువారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్....



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో మార్చి 10 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డిఐజి గారు ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డి ఐ జి గారు పోలీస్ కమీషనరేట్ చేరుకొని సాయుధ పోలీసులు వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ గారు పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., గారు, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ మరియు పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారిని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తాము. ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతాం. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల ప్రజల సహకారంతో ముందుకెళ్తాము. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ , చట్ట పరిది లో %షిశీఎశీఅ ఝఅ% కు న్యాయం జరిగేలా చూస్తామని , ఏవైన ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో వున్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువ వచ్చని వారికీ అండగా పనిచేస్తాం అన్నారు. 2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్ డి గా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు. ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్ గా నియమించబడ్డారు. నూతన సిపిని మర్యాదపూర్వకంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ పి . కరుణకార్ , పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఏ ఆర్ ఏసీపీ లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఉన్నారు.



## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్

**భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి రోజు మణికొండ మున్సిపాలిటీలో గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, సంఘం శ్రీకాంత్, సుమనళిని, భానుచందర్, బొడ్డు శ్రీధర్‌లతో కలిసి పుప్పాలగూడ ప్రాంతంలోని వినాయక్‌నగర్ ఫేస్%-%2 పరిసర ప్రాంతాలలో తిరిగి స్థానిక సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ గావించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే పేరుగాంచిన మణికొండ పరిధిలో కడు దీన స్థితిలో రహదారులు మారాయన్నారు. చెత్తాచెదారంలతో నిండి ఉన్న రహదారులు, పర్యవసానంగా దోమల బెడదతో ప్రజలందరూ అనారోగ్యం పాలవుతున్నారన్నారు. డ్రై నేజీ వ్యవస్థ సరిగ్గా లేనందున పొంగిపోర్లుతూ దుర్గంధంతో బాధపడుతున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటి బోరింగ్‌లలో నీరు లేక నీటి ట్యాంకర్లపై ఆధారపడుతున్నారన్నారు. విద్యార్థుల పరీక్షల సమయంలో పద్ధతీ పాడు లేకుండా కరెంట్ కట్టింగ్‌లతో ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేధన వెల్లదీస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు సమస్యలపై వెంటనే స్పందించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చేనేత కార్మికులు, పద్మశాలీయులు

**చేనేత కార్మికులకు రూ. లక్ష రుణ మాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి , అందుకు తీవ్ర కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు**

**చండూరులో పద్మశాలీయుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. లక్ష విరాళం ప్రకటించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు**



**చండూరు, క్రైమ్ మిర్రర్:** సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు రూ. లక్ష రుణమాఫీ ప్రకటించి జీవో విడుదల చేసిన సందర్భంగా చండూరులో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా పద్మశాలీలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు, పద్మశాలీలకు తాను అన్ని విధాల అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు. పద్మశాలీయుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. లక్ష విరాళాలని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారుడు కోడి గిరి బాబు, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూలూరు వెంకటేశం, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పున్న ధర్మేందర్, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, సంగెపు మల్లేష్, బొల్ల జనార్ధన్, సంగెపు శ్రీనివాసులు, తిరందాసు ఆంజనేయులు, సిపిఎస్ ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, చైర్మన్ చెరుపల్లి కృష్ణ, కర్నాటి శ్రీను, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, సిపిఎస్ గౌరవ సలహాదారులు ఏలే శ్రీను, సంగెపు శ్రీను, రావిరాల రాజు, అశోక్, బిక్షం, మణికుమార్ రవి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

గండిపేట్(క్రైం మిర్రర్): స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు కృష్ణమాచారి, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు పంబాల రాజు, పత్యాల నర్సింహ్మా, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ, రాధాకృష్ణ, యాదయ్య, సత్తులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరి మహాలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్న : సీఐ రజిత రెడ్డి



**కోదాడ మార్చి 10( క్రైమ్ మిర్రర్):** అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన ఊరి మహాలక్ష్మి వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకం గ్రామంలో జన్మించిన ప్రతి ఆడపిల్ల కు 21న జరిగే నామకరణం రోజున గ్రామంలోని ప్రతి కుటుంబం నుండి కొంత నగదును స్వచ్ఛందంగా సేకరించి గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ లో పాప పేరున ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తారు. అదేవిధంగా పాప పేరున ప్రధాన మంత్రి సుకన్య యోజన పథకం నమోదు చేసి ప్రతి సంవత్సరం మహాలక్ష్మి పథకం డిపాజిట్ పై వచ్చే వడ్డీ నీ పోస్ట్ ఆఫీస్ లో చెల్లించే విధంగా ఏర్పాటు చేశారు. పాప మేజర్ అయిన తర్వాత ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ఉన్న మహిళలను సన్మానించారు.



## ప్రపోజల్‌కి పెట్టిన పనులు శాంక్షన్ చేసి అభివృద్ధి చేయాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రపోజల్‌కి పెట్టిన పనులు శాంక్షన్ చేసి అభివృద్ధి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ప్రపోజల్‌కి పెట్టిన పనులు శాంక్షన్ చేయాలని కోరుతూ సోమవారం జోనల్ కమీషనర్ వెంకన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో రోడ్ల సమస్య అధికంగా ఉందన్నారు. నూతన సీసీ రోడ్లను వెంటనే వేయాలన్నారు. అలాగే కమ్యూనిటీహాల్స్ నిర్మాణాలు, దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఇదే విషయాన్ని జోనల్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలోనే పనులు శాంక్షన్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9393446188



# దలాల్ స్ట్రీట్‌లో తగ్గిన ఐపీఓల సందడి..

దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల జోరు తగ్గింది. ఒకప్పుడు వారానికి సగటున ఐదారు కంపెనీలు పబ్లిక్ ఇష్యూల రూపంలో సందడి చేయగా.. ఇప్పుడా ఉత్సాహం నీరుగారిపోయింది. ఫిబ్రవరి 14న ఐపీఓకు వచ్చిన క్వాలిటీ పవర్ తర్వాత.. గడిచిన మూడు వారాలుగా మెయిన్ బోర్డ్ నుంచి ఒక్కటంటే ఒక్క కంపెనీ కూడా ఐపీఓ రాలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. స్టాక్ మార్కెట్‌లో వరుస నష్టాలు, వాణిజ్య యుద్ధ భయాలు దీనికి కారణంగా తెలుస్తోంది. గతేడాది డిసెంబర్‌లో మెయిన్ బోర్డ్ నుంచి ఐపీఓకు వచ్చిన కంపెనీల సంఖ్య 16 ఉండగా.. ఈ ఏడాది జనవరి నాటికి ఆ సంఖ్య 5గా నమోదైంది. ఇక ఫిబ్రవరిలో నాలుగుకి పడిపోయింది. గతేడాదిలో మొత్తం 91 కంపెనీలు మార్కెట్ నుంచి ఏకంగా రూ.1.6 లక్షల కోట్లు సేకరించాయి. బలమైన రిటైల్ భాగస్వామ్యం, స్థిరమైన ఆర్థిక వ్యవస్థ ఇందుకు కారణం. అయితే గత రెండు నెలల నుంచి ఐపీఓల ఎంట్రీ తగ్గుముఖం పట్టింది. మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంటున్న కారణంగా మదుపర్లకు కొత్త లిస్టింగ్‌లపై ఆసక్తి తగ్గుతోంది. ప్రస్తుతం ఉన్న పోర్ట్‌ఫోలియోలను మెరుగుపరుచుకోవడంపై మదుపర్లు దృష్టి సారిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

**శరీరం చెప్పినట్లు వినాలి.. పనిగంటలపై సౌమ్య స్వామినాథన్**

ప్రస్తుతం సెబీ నుంచి ఆమోదం పొందిన 45 కంపెనీలు మార్కెట్ నుంచి రూ.67,000 కోట్లకు పైగా నిధుల్ని సమీకరించాలని చూస్తున్నాయి. అయితే ఆయా కంపెనీలేవీ తమ ఐపీఓ ప్రణాళికలను ఇప్పటి వరకు ప్రకటించకపోవడం గమనార్హం. మరో 69 కంపెనీలు సెబీ ఆమోదం కోసం వేచి ఉన్నాయి. ఈ కంపెనీలు మొత్తం రూ.1.15 లక్షల కోట్లకు పైగా నిధుల్ని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే ఇవన్నీ ఎప్పుడు మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనున్నాయో తెలియదు.

**కారణమేంటి?**

ప్రస్తుతం ప్రపంచ మార్కెట్లను వాణిజ్య యుద్ధ భయాలు వెంటాడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలు మదుపర్లలో ఆందోళన పెంచుతున్నాయి. దీనికితోడు దేశీయ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు తమ పెట్టుబడులు క్రమంగా వెనక్కి తీసుకుంటున్నారు. ఇలా పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలిపోవడంతో మన మార్కెట్‌పై ఒత్తిడి పెంచుతోంది. మరోవైపు రిటైల్ ఇన్వెస్టర్లకు ఐపీఓలపై ఆసక్తి తగ్గుతోందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో మార్కెట్లు కాస్త కోలుకున్నాక ఐపీఓకు రావడం మంచిదని పలు కంపెనీలు భావిస్తున్నాయి. ఈ కారణాలు ఐపీఓ బూమ్ తగ్గడానికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

## సిగరెట్ల వ్యాపారాన్ని విక్రయిస్తున్న ఫిలిప్ మోరిస్!




అమెరికా కేంద్రంగా 180 దేశాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న బహుళజాతి సంస్థ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్, అమెరికాలోని తన సిగార్ (సిగరెట్ల) వ్యాపారాన్ని విక్రయించాలని భావిస్తున్నట్లు వార్తా సంస్థ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. అమెరికా కేంద్రంగా 180 దేశాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న బహుళజాతి సంస్థ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్, అమెరికాలోని తన సిగార్ (సిగరెట్ల) వ్యాపారాన్ని విక్రయించాలని భావిస్తున్నట్లు వార్తా సంస్థ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. తద్వారా 1 బిలియన్ డాలర్ల (రూ.8700 కోట్ల)కు పైగా నిధులను రాబట్టుకోవాలని కంపెనీ భావిస్తోంది. ప్రస్తుతానికి చర్చలైతే జరుగుతున్నాయని.. ఇవి వ్యాపార విక్రయం దిశగా కచ్చితంగా వెళతాయని చెప్పలేమని సంబంధిత వ్యక్తులు వెల్లడించినట్లు సమాచారం. పొగ రహిత ఉత్పత్తుల దిశగా వెళుతున్నందునే, కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. స్వీడిష్ మాచ్ ఏబీని 16 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం 2023లో పూర్తయ్యింది. ఇందులో భాగంగా సిగార్ వ్యాపారం ఫిలిప్ చేతికి వచ్చింది. జిన్ నికోటిన్ పౌచెస్‌ను తన పోర్ట్‌ఫోలియోలో జత చేసుకోగలిగింది. ఈ ఒప్పందంతో సంప్రదాయ సిగరెట్ల నుంచి దూరంగా వెళ్లడానికి వీలైంది. 'పొగ' డబ్బులకు దూరంగా..డబ్బులు సంపాదించేందుకు పొగాకు ఉత్పత్తుల కంపెనీలు ఇతర మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో తాజా విక్రయ ప్రతిపాదన చోటుచేసుకోవడం గమనార్హం. ఇప్పటికీ మాల్‌బోరో, పార్లమెంట్ వంటి ప్రఖ్యాత సిగరెట్ బ్రాండ్లు ఫిలిప్ మోరిస్ వద్దే ఉన్నాయి. కంపెనీ ఎప్పటికైనా సిగరెట్ వ్యాపారాన్ని అమ్మేస్తుందని చీఫ్ ఎగ్జిక్యూటివ్ జాసెక్ ఓల్జాక్ గతంలో పేర్కొనడం గమనార్హం. ప్రస్తుతం కంపెనీ విక్రయాల్లో పొగ రహిత ఉత్పత్తుల వాటా 40% కాగా, 2030 కల్లా దీనిని మూడింట రెండొంతులకు చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# దేశీయ విఫణిలో వోల్వో ఎక్స్‌సీ90 ఫేస్‌లిఫ్ట్ లాంచ్

**వో**ల్వో ఎక్స్‌సీ90 ఫేస్‌లిఫ్ట్ భారతదేశంలో రూ. 1.02 కోట్ల (ఎక్స్-షోరూమ్) ధరతో లాంచ్ అయింది. ఇది దాని మునుపటి మోడల్ కంటే ఎక్కువ అప్డేట్స్ పొందింది. అయితే ఇది కేవలం ఒక వేరియంట్‌లో.. పెట్రోల్ పవర్‌తో మాత్రమే లభిస్తుంది. డెలివరీలు ఈ నెలలోనే ప్రారంభమవుతాయి. కొత్త వోల్వో ఎక్స్‌సీ90 ఫేస్‌లిఫ్ట్.. ఆరు రంగులలో, కొత్త అల్లాయ్ వీల్స్ పొందుతుంది. 11.3 ఇంచెస్ పెద్ద టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఇందులో ఉంది. మల్టీ-జోన్ క్లైమేట్ కంట్రోల్, డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, డ్రైవర్ అసిస్ట్ సిస్టమ్స్, పవర్డ్ సీట్లు, పవర్డ్ టెయిల్ గేట్, ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ వంటి ఫీచర్స్ కూడా పొందుతుంది.వోల్వో XC90 ఫేస్‌లిఫ్ట్ 2.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ద్వారా.. 250 Bhp పవర్, 360 Nm టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 48వీ మైల్డ్ హైబ్రిడ్ సిస్టమ్ కూడా పొందుతుంది. ఇంజిన్ 8 స్పీడ్ ఆటోమాటిక్ ట్రాన్స్మిషన్ ఎంపికను పొందుతుంది. ఇది కేవలం 7.7 సెకన్లలో గంటకు 0 నుంచి 100 కిమీ వరకు వేగవంతం అవుతుంది. ఈ కారు ఆడి క్యూ7, బీఎండబ్ల్యూ ఎక్స్5, మెర్సిడెస్ బెంజ్ జీఎల్ఈ, జీప్ గ్రాండ్ చెరోకీ వంటి వాటికి ప్రధాన ప్రత్యర్థిగా ఉంటుంది.



## అప్పుడు కొనలేకపోయారా? ఇప్పుడు కొనేయండి..

మంచి కెమెరా, డిస్‌ప్లే, పనితీరు, క్లీన్ యూజర్ ఎక్స్‌పీరియన్స్‌తో గతేడాది అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఒకటిగా నిలిచిన శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా ఫోన్ ఇప్పుడు భారీ తగ్గింపుతో లభిస్తోంది. అప్పట్లో అధిక ధర కారణంగా ఈ ప్రీమియమ్ ఫోన్‌ను కొనలేకపోయినవారు ఇప్పుడు కొనవచ్చు.శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా ఫోన్ ఇప్పుడు తగ్గింపు, బ్యాంక్ డిస్కౌంట్ల తరువాత రూ .93,000 కంటే తక్కువకు లభిస్తుంది. మార్కెట్లోకి శాంసంగ్ గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా వచ్చినప్పటికీ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రాకు క్రేజ్ అలాగే ఉంది. కాబట్టి మంచి కెమెరా, ఏఐ ఫీచర్లతో సరైన ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌పై భారీ డిస్కౌంట్ల కోసం చూస్తున్నట్లయితే అమెజాన్‌కి వెళ్లి ఈ డీల్ చూడవచ్చు.

**తగ్గింపు అలర్ట్**

శాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర ప్రస్తుతం అమెజాన్‌లో రూ.98,499గా ఉంది. లాంచ్ అయినప్పుడు దీని ధర రూ.1,29,999. అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డును ఉపయోగిస్తే రూ.2,955 తగ్గింపు లభిస్తుంది. అలాగే కస్టమర్లు నో కాస్ట్ ఈఎంఐ (వడ్డీ ఆదా కోసం), రూ .4,775 నుండి ప్రారంభమయ్యే స్టాండర్డ్ ఈఎంఐ ప్లాన్లను ఎంచుకోవచ్చు. ఇక ఈ ఫోన్ కొనుగోలు కోసం మీరు



మీ పాత ఫోన్ ఎక్స్ఛేంజ్ చేయవచ్చు. దీనికి ఆ ఫోన్ మోడల్, వర్కింగ్ కండీషన్, బ్రాండ్‌ను బట్టి రూ.22,800 వరకు పొందవచ్చు. యాడ్-ఆన్లుగా వినియోగదారులు రూ .6,999 టోటల్ ప్రొటెక్షన్ ప్లాన్‌ను కూడా ఎంచుకోవచ్చు.

**శాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా స్పెసిఫికేషన్లు**

120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ తో 6.8 అంగుళాల క్యూహెచ్ డీం అమోఎల్ఈడీ ప్యానెల్ ను ఇందులో అందించారు. ఈ డివైజ్ 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3 చిప్ సెట్‌పై నడుస్తుంది. ఇక బ్యాటరీ విషయానికి వస్తే.. 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ 45వాట్ ఛార్జింగ్‌ను సపోర్ట్ చేస్తుంది. ఈ డివైజ్ ఇప్పటికే లైవ్ ట్రాన్స్‌లేట్, సర్కిల్ టు సెర్చ్, నోట్ అసిస్ట్ వంటి గెలాక్సీ ఏఐ ఫీచర్లను అందిస్తోంది. రాబోయే ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7 అప్డేట్‌తో ఇది మరిన్ని ఏఐ ఫీచర్లను పొందుతుంది. కెమెరా విషయానికొస్తే.. 200 మెగాపిక్సెల్ ప్రైమరీ షూటర్, 50 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ విత్ 5ఎక్స్ ఆప్టికల్ జూమ్, 12 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్ ఉన్నాయి. 3ఎక్స్ ఆప్టికల్ జూమ్‌తో పాటు అదనంగా 10 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ లభిస్తుంది. ముందువైపు 12 మెగాపిక్సెల్ కెమెరాను అందించారు.

## బెస్ట్ సీఎన్‌జీ కార్లు: ధర రూ.10 లక్షల కంటే తక్కువే..

పెట్రోల్ ధరలు పెరగడం, సీఎన్‌జీ రీఫ్యూయలింగ్ స్టేషన్లు అందుబాటులోకి రావడం అన్నీ జరుగుతున్నాయి. ఈ తరుణంలో చాలామంది పెట్రోల్ కార్ల స్థానంలో సీఎన్‌జీ కార్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ కథనంలో రూ. 10 లక్షల కంటే తక్కువ ధర వద్ద లభించే ఉత్తమ సిఎన్‌జీ కార్లను గురించి తెలుసుకుందాం.ప్రస్తుతం భారతదేశంలో అందుబాటులో ఉన్న అత్యంత సరసమైన సీఎన్‌జీ కార్లలో ఒకటి 'మారుతి సుజుకి ఆల్టో కే10'. ఎల్ఎక్స్ఐ (ఓ), వీఎక్స్ఐ (ఓ) వేరియంట్లలో అందుబాటులో ఉన్న ఈ కారు ధరలు రూ. 5.8 లక్షలు, రూ. 6.04 లక్షలు. ఇందులోని 998 సీసీ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ 5300 %తీజూఎ% వద్ద 56 % పవర్, 3400 %తీజూఎ% వద్ద 82.1 టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్ పొందుతుంది. ఈ కారు 33.85 కిమీ/కేజీ మైలేజ్ అందిస్తుందని సమాచారం.

**మారుతి సుజుకి ఎస్-ప్రెస్సో సీఎన్‌జీ**

ఇది కూడా ఎల్ఎక్స్ఐ (ఓ), వీఎక్స్ఐ (ఓ) అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. దీని ధరలు వరుసగా రూ. 5.91 లక్షలు, రూ. 6.11 లక్షలు. ఈ కారులో 998 సీసీ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 56 పవర్, 82.1టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 5 స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ ఆప్షన్ పొందుతుంది. ఇది 32.73 కిమీ/కేజీ మైలేజ్ అందిస్తుంది.

**టాటా టియాగో సీఎన్‌జీ**

టాటా టియాగో సీఎన్‌జీ ధరలు రూ. 6 లక్షల నుంచి ప్రారంభమవుతాయి.

## కొత్త రకం ఫ్యాన్లు: వీటి గురించి తెలుసా?

వేసవిలో చాలామంది ఉపయోగించే క్యాప్స్ కూడా స్మార్ట్‌గా మారాయి. ఈ క్యాప్స్‌కు అటాచబుల్ మిని ఫ్యాన్ వస్తుంది. ముఖానికి కప్పుకొనే చోట ఈ ఫ్యాన్ ఉంటుంది. దీనికి సోలార్ ప్యానెల్స్ సహాయంతో పవర్ సరఫరా అవుతుంది. క్యాప్ ఎండకు ఎక్స్‌పోజ్ కాగానే ఆటోమేటిక్‌గా ఈ ఫ్యాన్స్ పనిచేస్తాయి. వీటిల్లో కొన్ని చార్జబుల్ స్టయిల్ మోడల్స్‌లోనూ లభిస్తున్నాయి. కంపెనీల్లో క్వాలిటీ బట్టి ధరల్లో తేడా ఉండొచ్చు. రివ్యూలను పరిశీలించి, కొనుగోలు చేసుకోవచ్చు.

**చేతిలోనే ఫ్యాన్స్**

విసనకర్రలను ఎక్కడికైనా తేలికగా తీసుకుపోగలిగినట్లే, ఈ మినీ ఫ్యాన్స్‌ను కూడా ఎక్కడికైనా సులువుగా తీసుకెళ్లవచ్చు. స్మార్ట్‌ఫోన్, పవర్ బ్యాంకు మాదిరిగానే ఈ మినీ ఫ్యాన్స్‌ను కూడా పాకెట్‌లో లేదా హ్యాండ్‌బ్యాగులో పెట్టుకోవచ్చు. మండుటెండల్లో ఇవి ఎంతగానో ఉపశమనాన్ని కలిగిస్తాయి. మల్టిపుల్ ఫ్యాన్ స్పీడ్స్‌కు తోడు రీచార్జబుల్ బ్యాటరీలు వీటిలో ఉంటాయి. వీటిలో కొన్ని యూఎస్‌బీ పవర్ సోర్స్‌కు కనెక్ట్ చేసుకుని కూడా వాడుకోవచ్చు. ఇలాంటి మినీ ఫ్యాన్స్‌లోనూ వివిధ రకాలు, స్టయిల్స్ ఉంటాయి. కొనుగోలు చేసే ముందు కాస్త నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం మంచిది.



# ఎఫ్ ఖాతాలు బోగస్ కంపెనీలకు అనుసంధానం!

### డబ్బు లాగేందుకు సైబర్ నేరగాళ్ల పన్నాగం

### సొంతంగానే తొలగించుకునేలా ఈపీఎఫ్‌వో 'డీలింక్' ఆప్షన్

హైదరాబాద్: రాజధాని హైదరాబాద్‌కు చెందిన ఓ ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు డబ్బు కోసం బెదిరిస్తూ కాల్ చేశారు. ఇవ్వనని చెప్పడంతో ఆయన పీఎఫ్ ఖాతా(యూఏఎన్)ను వారు బోగస్ కంపెనీకి అనుసంధానం చేశారు. ఆ విషయం తెలియని ఉద్యోగి మరో కంపెనీలో ఇంటర్వ్యూకు వెళ్లగా.. ఒకే సమయంలో రెండు కంపెనీల్లో పనిచేసినట్లు (మూన్‌లైటింగ్) సర్వీసు హిస్టరీలో కనిపించింది. దీంతో ఆయన ఉద్యోగావకాశం కోల్పోయారు. ఇలాంటి ఖాతాలను తొలగించాలంటే ఈపీఎఫ్‌వోకు పరిపాలన, సాంకేతిక అడ్డంకులు ఎదురయ్యేవి. ఇప్పుడు దీనికి పరిష్కారం లభించింది. ఉద్యోగులే సొంతంగా బోగస్ కంపెనీ వివరాలు తొలగించుకునేందుకు వీలుకల్పిస్తూ.. 'డీలింక్' ఆప్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఏకకాలంలో రెండు సంస్థల్లో పనిచేయకూడదు. దీన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరస్థులు.. ఉద్యోగులను డబ్బు డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వని ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలను ఒడిశా, యూపీ, రాజస్థాన్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో నమోదైన బోగస్ కంపెనీల్లో పనిచేస్తున్నట్లు లింకు చేశారు.

ఇలాంటి మోసాలపై ఇటీవల ఈపీఎఫ్‌కు, పోలీసులకు ఫిర్యాదులు పెరిగాయి. పీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బోగస్ కంపెనీల వివరాలు తొలగించాలంటే ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారించి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చేది. ఈపీఎఫ్‌వో ఇప్పుడు ఈ పద్ధతిని మార్చింది. చందాదారులకు తెలియకుండా పీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బోగస్ కంపెనీల వివరాలను వారే వ్యక్తిగతంగా తొలగించుకునే ఆప్షన్‌ను అమలులోకి తెచ్చింది.

**డీలింక్ ఎలా చేయాలంటే...**

చందాదారులు ఈపీఎఫ్ మెంబర్ పోర్టల్‌లో యూఏఎన్ నంబరు, పాస్‌వర్డ్ నమోదు చేసి లాగిన్ కావాలి.తరువాత హోంపేజీలోని 'వ్యూ' ఆప్షన్‌లో ఉండే 'సర్వీస్ హిస్టరీ' మెనూ ఎంచుకోవాలి. ఈ సర్వీసు హిస్టరీలో తెలియకుండా పీఎఫ్ ఖాతా లింకు అయిన కంపెనీ వివరాలతో పాటు ఆ పక్కనే 'డీలింక్' ఆప్షన్ ఉంటుంది. డీలింక్‌ను ఎంపిక చేసుకున్న తరువాత ఆధార్ అనుసంధాన మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేస్తే డీలింక్ ప్రక్రియ పూర్తవుతుంది. తర్వాత సర్వీసు హిస్టరీలో చూస్తే డీలింక్ అయిన కంపెనీ వివరాలు కనిపించవు.ఒకవేళ ఉద్యోగి నిజంగానే రెండు కంపెనీల్లో పనిచేస్తే (మూన్‌లైటింగ్).. రెండు సంస్థలూ ఈపీఎఫ్ చందా చెల్లించినట్లు రికార్డుల్లో నమోదైతే డీలింక్ చేయాలనుకున్నా వీలుకాదు.

# సిఎం చంద్రబాబుతో బిజెపి నేతల భేటీ

### పురంధేశ్వరితో వెళ్లి కలిసి సోము తదితరులు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీలో నామినేషన్ వేసిన అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి , మంత్రి సత్యకుమార్, బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలతో పాటు వచ్చి సీఎంను కలిశారు. ఈ సందర్భంగా కూటమి తరఫున బిజెపికి ఒక ఎమ్మెల్సీ సీటు ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు.



# నరసరావుపేట కోర్టులో పోసానికి బెయిల్

**పల్నాడు(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసుల్లో సినీ నటుడు పోసాని కృష్ణమురళీకి స్వల్ప ఊరట లభించింది. పల్నాడు జిల్లా నరసరావుపేట రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో పోసానికి బెయిల్ మంజూరు అయ్యింది. పోసానికి బెయిల్ మంజూరు చేస్తూ నరసరావుపేట జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. రూ.10 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని న్యాయమూర్తి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# జూన్ నాటికి పోలవరం ఎడమకాలువ పనులు

### నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు

**ఏలూరు (క్రైమ్ మిర్రర్):** పోలవరం ఎడమ కాల్వ పనులు ఈ ఏడాది జూన్ నెల నాటికి పూర్తి చేసి ఉత్తరాంధ్రకు సాగునీరు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2026 జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇవాళ(సోమవారం) పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మట్లాడారు. ఏడు వందల కిలోమీటర్ల ప్రవహించి రాయలసీమను సస్యశ్యామలం చేసే హంద్రీనీవా ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టామని మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు. పాలకొల్లు నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో 99 పనుల కోసం రూ. 37.63 కోట్లు కేటాయించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. పాలకొల్లు పట్టణంలో పది వార్డుల ఏరియాను ముంచెత్తుతున్న దమయ్యపర్తి కోడు ప్రక్షాళనకు రూ. 14 కోట్లు మంజూరు చేశామన్నారు. రూ. 8 కోట్ల వ్యయంతో యలమంచిలి మండలంలో గోదావరి ఏటిగట్టు పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వివిధ మురుగు కాలువల ప్రక్షాళనకు రూ. 16 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. కాజ, మాదవయ్యపాలెం స్లూయిస్ మరమ్మతులకు రూ. 9 కోట్లు అంచనాలతో ప్రతిపాదనలు చేశామని అన్నారు. చింతలపూడి ప్రాజెక్టు పనులు కూడా త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# మాజీ సిఎం తనయుడి నివాసంలో ఇడి సోదాలు

**రాయపూర్,(క్రైమ్ మిర్రర్):** ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ భగేల్ కుమారుడు చైతన్య నివాసంలో సోమవారం ఈడీ సోదాలు నిర్వహించింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో భాగంగా ఈ తనిఖీలు జరిగాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. మొత్తం 15 ప్రాంగణాల్లో సోదాలు జరిగాయి. వాటిలో భిలాయి ప్రాంతంలో ఉన్న చైతన్య భగేల్ నివాసం కూడా ఉంది. ఈ తనిఖీల నేపథ్యంలో భగేల్ కార్యాలయం నుంచి స్పందన వచ్చింది. 'ఏడు సంవత్సరాలు నడిచిన తప్పుడు కేసును కోర్టు కొట్టివేసింది. కానీ ఇప్పుడు ఈడీ అతిథులు వచ్చి భగేల్ నివాసంలో తనిఖీలు చేశారు' అని మండిపడింది. ఛత్తీస్‌గఢ్ (అరరజీబిబితిబణజీసర) మద్యం కుంభకోణంతో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఆరోపణలు ఉన్నాయి. మద్యం సిండికేట్‌కు రూ.రెండువేల కోట్ల మేర లబ్ది చేకూరిందని ఈడీ గతంలో పేర్కొంది. దర్యాప్తులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పాటు వ్యాపారవేత్తలను అరెస్టు చేసింది.

# పార్టీకోసం పనిచేసిన అనుభవం సోముది

### మంత్రి సత్యాకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీల్లో బీజేపీ తరపున సీనియర్ నాయకులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు నామినేషన్ వేశారని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు సహకారం ఆశీర్వాదం కోరడం జరిగింది.. బీజేపీ సిద్ధాంతంతో పార్టీ విస్తరణ కోరకు నిరంతరం సోము వీర్రాజు సేవలు అందిస్తున్నారని అన్నారు.. ఎమ్మెల్సీ స్థానానికి సరైన అభ్యర్థిగా అతడ్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. . గతంలో శాసన మండలి సభ్యుడిగా ప్రజా సమస్యలపై సోము పోరాటం చేశారు.. విశేష అనుభవంతో శాసన మండలిలో బీజేపీ అడుగు పెడుతుంది.. సంఖ్య బలం మండలిలో ఉందని వైసీపీ సభ్యులు వస్తున్నారు.. మండలిలో వారు చేస్తున్న అసత్య ప్రచారాన్ని మేము ఎండకడుతున్నాం.. అలాగే, సీనియర్ నాయకులు అయిన సోము వీర్రాజు మాతో పాటు గళం విప్పుతారు.. ఇక, స్వర్ణంధ్ర ప్రదేశ్ ని తీర్చిది÷-దదెందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది అని మంత్రి సత్య కుమార్ చెప్పుకొచ్చారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు మాట్లాడుతూ.. చంద్రబాబు ఆధ్వర్యంలో మేము కలిసి పని చేస్తామన్నారు. రెండోసారి కౌన్సిల్ సభ్యుడిగా ప్రవేశిస్తున్నాను.. కేంద్ర పార్టీ ప్రతిపాదన మేరకు సీఎం చంద్రబాబు అమోదించారు..

# కేంద్రీయ విద్యాయాల్లో ఎంపిల కోటా

### పునరుద్దరించేది లేదన్న కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు పార్లమెంటు సభ్యులకు గతంలో ఇచ్చిన కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన లేదని కేంద్రం తేల్చి చెప్పింది. లోక్‌సభలో జేడీయూ ఎంపీ రాంప్రీత్ మండల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తూ బదిలీ అయ్యే ఉద్యోగుల పిల్లల విద్యావసరాలను తీర్చేందుకు కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటయ్యాయి. వీటి ద్వారా దేశవ్యాప్తంగా ఒకేరకమైన విద్య అందుతుంది. అయితే, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఈ ప్రవేశాల్లో ఉండే ఎంపీ కోటా సహా పలు ప్రత్యేక ప్రొవిజన్లను గతంలో ఉపసంహరించుకుంది. ఈ ప్రత్యేక కోటాలు తరగతి గది సంఖ్యకు మించి ఉండటంతో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి అధికంగా ఉండేది.

# అమరావతి నిర్మాణానికి పూర్తి సహకారం

### అంతర్జాతీయ రుణాల కోసం చేయూత

### ఇవేవీ అప్పుల పరిమితిలోకి రావు

### ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని.. అందుకు అనుగుణంగానే రాజధానికి రుణాలు సమకూర్చే వ్యవహారంలో సహాయ సహకారాలు అందిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)ల నుంచి తీసుకునే రుణాలు ఏపీ అప్పుల పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో వైకాపా సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలు ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని అన్నారు. రాజధాని ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం ఇప్పటివరకు ప్రత్యేక సాయం, గ్రాంట్స్ కింద ఏపీకి రూ.2,500 కోట్లు ఇచ్చాం. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్ల చొప్పున రుణ ఆమోదం కోసం సాయం చేశాం. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ రుణాలకు



సంబంధించిన పంపిణీ ఇంకా జరగలేదు.ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా గరిష్ఠంగా రూ.1,500 కోట్లు, ప్రత్యేక సాయంగా (గ్రాంట్) ఆంధ్రప్రదేశ్‌కు 'కౌంటర్ పార్ట్ ఫండింగ్' సమకూర్చాలని కూడా నిర్ణయించాం. ఈ ప్రాజెక్టుకు అందిస్తున్న రుణాన్ని రాష్ట్ర రుణ పరిమితి (ఎఫ్ఆర్‌బీఎం)లో లెక్కించకూడదని నిర్ణయించాం. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగంపై పర్యవేక్షణ ఉంటుందని కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా వివరించారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

### టిడిపి నుంచి ముగ్గురు నామినేషన్ దాఖలు

### బిజెపి నుంచి సోము వీర్రాజు నామినేషన్

### హాజరైన మంత్రులు లోకేశ్, అచ్చన్నాయుడు

అమరావతి,మార్చి10(ఆర్ఎన్ఎ): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. వెనుకబడిన వర్గాలకు చెందిన బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్.. ఎస్సీ సామాజికవర్గం కావలి గ్రీష్మకు తెదేపా అవకాశం కల్పించింది. జనసేన నుంచి నాగబాబు, భాజపా తరఫున సోము వీర్రాజు అభ్యర్థిత్వాలు ఖరారైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. తరవాత బిజెపి నుంచి సోమువీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల కోటాలో ప్రకటించిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజెపి కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శు క్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు ,బీజేపీ కి చెందిన సోమువీర్రాజు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తొలుత టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా తుదుపరి బీజేపీ కి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తదుపరి ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామినేష్ పత్రాలను కూడా దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి ,రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప ఒక్కొక్కరిచే



ప్రతిజ్ఞ చేయించారు.ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ది శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ది శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరు కాగా, మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బీజేపీకి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు,ఆంధప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

# క్యాబ్ తరహా అంబులెన్స్ సేవలు

### కొత్త తరహా సేవలకు జెన్జో శ్రీకారం

**ముంబయి,(క్రైమ్ మిర్రర్):** క్యాబ్ సర్వీసుల్లానే అంబులెన్స్ సర్వీలసులు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఇక దేశంలో అత్యవసర సమయాల్లో అంబులెన్సుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం ఉండకపోవచ్చు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీస్ ప్రొవైడర్ జెన్జో.. కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. క్యాబ్ తరహాలో కాల్ చేసిన 15 నిమిషాల్లోనే అంబులెన్సు సదుపాయాన్ని కల్పించేందకు 450 నగరాల్లో 25 వేల ప్రైవేటు అంబులెన్సులను ప్రారంభించింది. అత్యవసర సమయాల్లో స్పందించే తీరు, ప్రథమ చికిత్స, సీపీఆర్ శిక్షణ అందించేందుకు జొమాటో సహా ఇతర ఇ-కామర్స్ సంస్థలతో జట్టు కట్టినట్లు జెన్జో తెలిపింది. సాధారణంగా డెలివరీ సిబ్బందే ముందుగా స్పందిస్తుంటారని, అందుకే వారికి ప్రాణాలను కాపాడే పద్ధతులపై అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. డిజిటల్ టెక్నాలజీ సాయంతో మెడికల్ ఎమర్జెన్సీ సేవల మౌలిక సదుపాయాలను అందించడమే తమ లక్ష్యమని జెన్జో సహ వ్యవస్థాపకులు, సీఈఓ శ్వేత మంగళ్ తెలిపారు. ఇందుకోసం జాతీయ స్థాయిలో 1800 102 1298 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఒకే తరహా ఛార్జీల విధానం ఉంటుందని పేర్కొన్నారు. తొలి 5 కిలోమీటర్లకు బేసిక్ అంబులెన్సు ధర రూ.1500గా నిర్ణయించినట్లు తెలిపారు. ఆపై ప్రతి కిలోమీటరుకు రూ.50 చొప్పున చెల్లించాల్సి ఉంటుదన్నారు. కార్డియాక్ అంబులెన్స్‌కు తొలి 5 కిలోమీటర్లకు రూ.2500, ఆపై కిలోమీటరుకు రూ.100 చొప్పున చెల్లించాలని కంపెనీ చెప్పారు. దేశంలో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు బలోపేతం చేసేందుకు ఆస్పత్రులు, స్థానిక అధికారులు, కార్పొరేట్, ప్రైవేటు అంబులెన్సులతో జట్టుకట్టినట్లు కంపెనీ తెలిపింది.

# పన్నులు తగ్గించాలని కోరకండి

### అలా చేస్తే సంక్షేమం ఆగిపోతుంది

### పారిశ్రమ వర్గాలకు నితిన్ గడ్కరీ సూచన

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పరిశ్రమ వర్గాలకు సూచించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం అన్నారు. కాబట్టి..జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు. తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని..కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత అని మంత్రి అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8 శాతం ఉండగా.. యూఎస్, ఐరోపా దేశాల్లో 12 శాతం ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



# రాజమౌళి సినిమాలో మహేశ్‌బాబు పాత్ర పేరేంటో తెలుసా?

ప్రస్తుతం మహేష్‌బాబు ఒడిశాలో ఉన్నారు. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ నెలాఖరు వరకు అక్కడి పర్వత ప్రాంతాల్లోని పలు లొకేషన్లలో ప్రధాన ఘట్టాలను తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. ఈ పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ కోసం మహేష్‌బాబు సరికొత్త మేకోవర్‌తో సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమాలో మహేష్‌బాబు పాత్ర గురించి ఆసక్తికరమైన విషయం బయటికొచ్చింది. ఇందులో ఆయన రుద్ర అనే పాత్రలో కనిపిస్తారని తెలిసింది. మహేష్‌బాబు సినిమాల్లో ఆయన పాత్రల పేర్ల విషయంలో కూడా ప్రత్యేకతలు కనిపిస్తాయి. 'పోకిరి'లో పండు, 'అతడు'లో పార్థు, 'గుంటూరు కారం'లో రమణ వంటి పేర్లు ప్రేక్షకులకు బాగా గుర్తుండిపోయాయి. దాంతో రాజమౌళి సినిమాలోని 'రుద్ర' అనే పేరు కూడా పాన్ ఇండియాకు రీచ్ అయ్యేలా బాగుందని అభిమానులు సోషల్‌మీడియాలో అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ సినిమాకు 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది.



# 'డాన్ 3' నుంచి తప్పుకున్న కియారా.!

బాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో డాన్ 3 ఒకటి. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు ఫర్హాన్ అక్తర్ దర్శకత్వం వహించబోతుండగా.. రణవీర్ సింగ్ డాన్ పాత్రలో నటించబోతున్నాడు. ఈ సినిమా 'డాన్' ఫ్రాంచైజీలో మూడవ భాగం, ఇంతకుముందు షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' (2006), 'డాన్ 2' (2011) చిత్రాలకు కొనసాగింపుగా ఈ చిత్రం రాబోతుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా కియారా అద్వానీని చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి కియారా తప్పుకున్నట్లు బాలీవుడ్ సినీ వర్గాల సమాచారం. కియారా తల్లి కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. నటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో 2023లో కియారాకు వివాహం కాగా.. తాజాగా తాము పేరెంట్స్ కాబోతున్నట్లు ఈ జంట ప్రకటించింది. ప్రెగ్నెన్సీ కారణంగానే ఈ ప్రాజెక్ట్ నుంచి కియారా తప్పుకున్నట్లు తెలిసింది. దీంతో డాన్ 3లో కొత్త హీరోయిన్ కోసం మళ్లీ వెతకడం మొదలుపెట్టారు చిత్రనిర్మాతలు. మరోవైపు డాన్ 3ని వదులుకున్న కియారా తన ఇతర ప్రాజెక్టులైన వార్ 2(హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్), టాక్సిక్(కేజీఎఫ్ యష్) చిత్రాల షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో ఉంది. ఈ సినిమాల అనంతరం పూర్తిగా విరామం తీసుకుని అమ్మతనాన్ని ఆస్వాదించాలని చూస్తున్నట్లు సమాచారం.



# మన గురించి ప్రజలెందుకు ఆలోచించాలి?

కళాకారులు తమ కళారూపాల ద్వారా మాత్రమే ప్రేక్షకులకు చేరువ కావాలి తప్ప.. వ్యక్తిగతంగా కాకూడదు. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలు ఎంత గోప్యంగా ఉంటే అంత మంచిది. అందుకే.. సోషల్ మీడియా అకౌంట్ ఉన్నా.. దాన్ని తక్కువగా వాడతాను.' అంటున్నది అందాలభామ యామీ గౌతమ్. ఇంకా ఆమె చెబుతూ 'ఈ మధ్య చాలామంది సెలబ్రిటీలు వారి జీవితాల్లో జరిగే ప్రతి విషయాన్నీ సోషల్ మీడియాతో పంచుకుంటున్నారు. తినే తిండి దగ్గరనుంచి ఖాళీ సమయాల్లో తమ జీవన విధానం వరకూ ప్రతి విషయాన్నీ సోషల్ మీడియాలో ప్రస్తావిస్తున్నారు. అది మంచి పద్ధతి కాదు. మన జీవితంలో జరిగే ప్రతీది సమాజానికి అక్కర్లేదు. అసలు మన గురించి ప్రజలు ఎందుకు ఆలోచించాలి?. వాళ్లకు మన గురించి ఎంత తక్కువ తెలిస్తే.. మన పాత్రలు వాళ్లకు అంత ఎక్కువ కనెక్ట్ అవుతాయ్. తెరపై కనిపించగానే మన వ్యక్తిగత జీవితం వాళ్లకు గుర్తురాకూడదు.' అని అభిప్రాయపడ్డారు యామీ గౌతమ్. తన కుమారుడి గురించి మాట్లాడుతూ 'నా కొడుకుని కూడా మీడియాకు దూరంగా పెంచాలనుకుంటున్నా. వాడు సెలబ్రిటీ కొడుగ్గా కాకుండా సామాన్యుడిగా పెరగాలని ఆశిస్తున్నా' అని తెలిపారు యామి.

# "దేవర 2" పై ఇంట్రెస్టింగ్ బజ్!

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ఇపుడు భారీ బాలీవుడ్ సీక్వెల్ వార్ 2 లో నటిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఈ సినిమా దాదాపు పూర్తి కవస్తుండగా ఈ సినిమా తర్వాత తారక్ సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో క్రేజీ ప్రాజెక్ట్ (%చీ= చీవవశ్రీ%) చేయనున్నాడు. అయితే ఈ సినిమా పై లేటెస్ట్ బజ్ ఒకటి వినిపిస్తోంది. తారక్ ఈ చిత్రాన్ని కూడా సాధ్యమైనంత త్వరగా షూట్ ని పూర్తి చేసేయాలని డిసైడ్ అయ్యాడట. ఎందుకంటే ఈ సినిమా తర్వాత వెంటనే దేవర 2 స్టార్ట్ చేయాలని చూస్తున్నాడట. అందుకే నీల్ ప్రాజెక్ట్ వీలైనంత త్వరగా ఫినిష్ చేసి ఈ ఏడాది లోనే దేవర 2 కూడా పట్టాలెక్కించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందిస్తున్నాడు అలాగే దర్శకుడు కొరటాల శివ ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్, ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా చూసుకుంటున్నట్టు తెలుస్తోంది.



# ల్ రూబా' ట్రైలర్ టాక్.. యాక్షన్ ప్యాక్డ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం లేటెస్ట్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ 'దిల్ రూబా' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు విశ్వ కరుణ్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ నుంచి పోస్టర్స్, సాంగ్స్, టీజర్ ప్రేక్షకుల్లో సినిమాపై మంచి అంచనాలు క్రియేట్ అయ్యేలా చేశాయి. ఇక తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పూర్తి రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రాబోతుందని ఈ ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. కాలేజీ లైఫ్‌లో సాగే లవ్ స్టోరీ మనకు ఈ సినిమాలో మరోసారి చూపెట్టబోతున్నారు. అయితే, హీరోకి ముక్కుమీద కోపం ఉండటం.. అతనికి గతంలోనే ఓ ప్రేమకథ ఉండటం.. తన మాజీ ప్రియురాలు మరోసారి అతని జీవితంలోకి రావడంతో అతడి లవ్ స్టోరీ ఎలాంటి మలుపు తిప్పుకుంటుందా.. అనేది ఈ సినిమా మెయిన్ ప్లాట్‌గా ఉంటుందని ఈ ట్రైలర్ ద్వారా తెలిపే ప్రయత్నం చేశారు. రొమాన్స్‌తో పాటు యాక్షన్ డోస్ ఈ సినిమాలో పుష్కలంగా ఉంటుందని ఈ ట్రైలర్ ద్వారా వెల్లడించారు. ఇక కిరణ్ అబ్బవరం మరోసారి తనదైన పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ సినిమాలో రుక్సర్ ధిల్లోన్, కేథి డేవిసన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సత్య, దయానంద్ రెడ్డి ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నాడు. మార్చి 14న ఈ చిత్రాన్ని థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.